ధాన్యం కొనుగోళ్లు ఎప్పుడో..

- పెద్దవూర సబ్ మార్కెట్ యార్డుకు భారీగా వస్తున్న ధాన్యం
- ఇప్పటివరకు ప్రారంభం కాని కొనుగోలు కేంద్రం


పెద్దవూరలోని మార్కెట్ యార్డు ఆవరణలో ఆరబోసిన ధాన్యం

పెద్దవూర: పెద్దవూరలోని సబ్ మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారన్న ఆశతో రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్లలో తీసుకువచ్చి రాశులుగా పోశారు. ఇప్పటివరకు రైతులు సుమారు వేయి కింటాళ్ల ధాన్యం తీసుకువచ్చారు. కానీ అధికారులు ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని తక్కువ ధరకు దళారులకు విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంటుంది. అధికారులు రేపు, మాపు అంటున్నారే తప్ప ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం లేదని రైతులు వాపోతున్నారు. ప్రస్తుతం అక్కడక్కడా వర్షాలు పడుతుండటంతో మార్కెట్ యార్డులో పోసిన వడ్లు తడుస్తాయేమోనని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ధాన్యాన్ని తెచ్చి 15 రోజులైంది



గత యేడాది లాగే ఈ సంవత్సరం కూడా పెద్దవూరలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారన్న ఆశతో 15 రోజుల క్రితం సబ్ మార్కెట్ యార్డుకు ట్రాక్టర్‌లో వడ్లను తీసుకువచ్చా. యాసంగిలో పది ఎకరాల్లో వరి సాగు చేశా. 650 బస్తాల వడ్లు వచ్చాయి. దళారులు తక్కువ ధరకు అడిగారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తుండటంతో ఆలస్యమైనా పర్వాలేదన్న ఉద్దేశంతో ఇక్కడే రాశులుగా పోసి రోజూ కాపాలా ఉంటున్నా.
– కంచర్ల వెంకట్‌రెడ్డి, రైతు, సంగారం

వర్షం వస్తుందేమోనని భయంగా ఉంది



త్వరగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ధాన్యం కొంటారన్న ఆశతో గత 15రోజుల క్రితం వడ్లు తెచ్చి పోశాను. గత వారం రోజులుగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటంతో ఎప్పుడు వర్షం వస్తుందోనని భయంగా ఉంది. రోజు ఊరు నుంచి రావడం రాత్రిదాకా ఉండి కుప్పగా పోసి పట్టా కప్పి వెళ్లడం పరిపాటిగా మారింది. త్వరగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఆదుకోవాలి.
– వల్లపల్లి దామోదర్‌రెడ్డి, రైతు, ఏనేమీదిగూడెం

క్లుప్తంగా

విద్యార్థులకు మంత్రి అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కొండమల్లేపల్లి: కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో గత నెల 28న నిర్వహించిన మూగ, చెవుడు విద్యార్థుల క్రీడాపోటీల్లో కొండమల్లేపల్లి మండల పరిధిలోని జోగ్యతండా సమీపంలోని సాలిడార్ పాఠశాలకు చెందిన 8వ, 9వ తరగతుల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 100 మీటర్లు, జావలిన్ త్రో తదితర విభాగాల్లో ఐదుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్రం నుంచి ఐదుగురు పథకాలు పొందారు. ఈ మేరకు సోమవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో పాఠశాల నిర్వాహకుడు భాస్కర్ ఆధ్వర్యంలో బధిర విద్యార్థులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 35 మందికి సీఎం సహాయ నిధి నుంచి సుమారు రూ.9,23,500 విలువ గల చెక్కులు మంజూరయ్యాయి. వీటిని సోమవారం హాలియా పట్టణంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు సుమతిపురుషోత్తం, అల్లి పెద్దిరాజు యాదవ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎక్కలూరి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు వర్ర వెంకట్‌రెడ్డి, రమేష్, హాలియా పట్టణ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని రామచంద్రగూడం సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11కేవీ ఫీడర్ లైన్ పనులు జరుగుతున్నందున రామచంద్రగూడం, చైతన్యనగర్, తాళ్లగడ్డ, రాంనగర్ పరిసర ప్రాంతాల్లో మంగళవారం సాయంత్రం 4గంటల నుంచి 5:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్ కో టౌన్ ఏఈ మహేష్ సోమవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

చలి వేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

దేవరకొండ: చలి వేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎంపీడీఓ డానియల్ అన్నారు. సోమవారం దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దాహార్తి తీర్చేందుకు గ్రామ పంచాయతీల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, వెంకట్, పంచాయతీ కార్యదర్శి అంబేడ్కర్, నిరంజన్, కీర్తి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నేడు రౌండ్ టేబుల్ సమావేశం

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో గల మహాత్మాజ్యోతిరావ్‌పూలే బీసీ భవన్‌లో మంగళవారం జరిగే రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, సీపీఐ మండల కార్యదర్శి సయ్యద్ కోరారు. సోమవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బీసీల భవిష్యత్ కార్యాచరణపై ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట జిల్లా యాదగిరి, లింగానాయక్, బంటు రాజేశ్వరి తదితరులున్నారు.

గడ్డివాము దగ్ధం

వేములపల్లి: మండలంలోని ఆమనగల్లు గ్రామంలో సోమవారం ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. గ్రామానికి చెందిన బయ్య సైదులు తన పశువుల మేత కోసం రూ.లక్ష విలువ చేసే గడ్డిని తీసుకురాగా ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. వెంటనే గ్రామపంచాయతీ నీటి ట్యాంకర్ ద్వారా మంటలు ఆర్పివేసినప్పటికీ అప్పటికే గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. ప్రభుత్వం తనకు నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నాడు.

బహుమతుల ప్రదానం

తిరుమలగిరి(నాగార్జునసాగర్): శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి మహిళా కోలాట పోటీల్లో విజేతలకు సోమవారం ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.50వేలు ఆంజనేయ స్వామి కోలాట బృందం గూడూరు, ద్వితీయ బహుమతి రూ.40వేలను సూర్యాపేటకు చెందిన చందులాల్ కోలాట బృందం, మూడో బహుమతి రూ.30వేలను అమరవేశ్వర కోలాట బృందం అచ్చంపేట, నాలుగో బహుమతి రూ.20వేలు అరె శ్రీనివాస కోలాట బృందం గరిడేపల్లి, ఐదో బహుమతి రూ.15వేలు నేరమ్మతల్లి కోలాట బృందం మేళ్లచెరువు, ఆరో బహుమతి రూ.10వేలు బంగారు మైసమ్మతల్లి కోలాట బృందం నంగోనితండా, ఏడో బహుమతి రూ.5వేలు బుడియబాపు కోలాట బృందం రంగుండ్ల టీంలు గెలుచుకున్నాయి.

అమ్మవారి ఆలయ నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


విద్యానగర్‌లో శ్రీ మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: శ్రీమహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని విద్యానగర్‌లో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఆలయ నిర్మాణానికి దాతలు సైతం ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ కౌన్సిలర్ గుంజ శ్రీనివాస్, చంద్రకళ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కోల సైదులు, కూనల కృష్ణ, కోడి వెంకటయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌రావు, అశోక్‌కుమార్, సుబ్బారావు, సైదానాయక్, సైదులు, వాసు, శ్రీనివాస్, రాజారాంనాయక్, సైదిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నేతి వెంకటేశ్వర్లు, సరోజిని, కృష్ణారెడ్డి, పద్మ, పూలమ్మ, దామోదర్‌రెడ్డి, రమావత్ సైదానాయక్, వేణుగోపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి కల్యాణం


కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

గుర్రంపోడు: మండలంలోని కొప్పోలు గ్రామంలో సోమవారం తెల్లవారుజామున శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణమహోత్సవం నిర్వహించారు. మాజీ ఎంపీపీ చనమల్ల మాధవీ జగదీశ్వర్ రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ ఐతగోని పరమేష్, మహబూబ్ నగర్ సీఐ బొడ్డు నగేష్, కాటేపల్లి గిరి పంతులు, అన్నెపర్తి రామకృష్ణ శర్మ, కాటేపల్లి రాధాకృష్ణ పంతులు, బొమ్ము శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ ఆవుల వెంకన్న, కజ్జం నాగభూషణం, కొత్త నాగరాజు, తేలుకుంట్ల రవి పాల్గొన్నారు.

విజయవిహార్ ఆధునీకరణ పనులు ముమ్మరం


ఆధునీకరణ పనులు జరుగుతున్న విజయవిహార్

నాగార్జునసాగర్: అంతర్జాతీయ అందాల పోటీలకు హైదరాబాద్ వేదిక అవుతున్న నేపథ్యంలో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్‌లోని విజయ విహార్‌ను ఆధునీకరిస్తున్నారు. మే7వ తేదీ నుంచి 31వ తేదీ వరకు జరుగనున్న మిస్‌వరల్డ్ పోటీలకు వస్తున్న సుందరీమణులు మే12వ తేదీన నాగార్జున సాగర్‌ను సందర్శించనున్నారు. దీంతో నాగార్జున సాగర్‌లో విడిది చేయడానికి అంతర్జాతీయ స్థాయిలో విజయవిహార్‌లోని గదులను ఆధునీకరిస్తున్నారు. రూ.5కోట్ల వ్యయంతో 38 గదులను ఆధునీకరణ చేస్తున్నారు. సరోవర్ విభాగం పనులు కొంత మేరకు పూర్తి కావడంతో దానికి రంగులు వేస్తున్నారు. పనులపై కలెక్టర్ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. 20 రోజుల్లో పనులు పూర్తి అవుతాయని పర్యాటక సంస్థకు చెందిన డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

- డీఎస్పీ రాజశేఖర్‌రాజు


రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ: ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడాలని డీఎస్పీ రాజశేఖర్‌రాజు అన్నారు. సోమవారం జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ మునీర్ అహ్మద్ జన్మదినం సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద జనమైత్రి ఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ రాజశేఖర్‌రాజు ప్రారంభించారు. రక్తదానంలో పాల్గొన్న 40 మందిని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్, రూరల్ ఎస్ఐ లక్ష్మయ్య, నాగార్జున డిగ్రీ కళాశాల అధినేత అనుముల మధుసూదన్‌రెడ్డి, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షుడు అహ్మద్, డాక్టర్ బాలాజీ, యాదగిరి, దయాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి


ఎద్దుల పందేలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

హాలియా: పేదల ఆకలి తీర్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండలంలోని చింతగూడెం గ్రామంలో సన్న బియ్యం లబ్ధిదారుడు కూరాకుల పార్వతమ్మ, కృష్ణయ్య ఇంట్లో ఎమ్మెల్యే సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్, నాయకులు చింతల చంద్రారెడ్డి, బైరెడ్డి కోటిరెడ్డి, గౌనీ రాజారమేష్ యాదవ్, నకిరేకంటి సైదులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవనం ప్రారంభం

హాలియా: అనుముల మండలంలోని నాయుడుపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి నారాయణ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎద్దుల పందేలకు ఆదరణ పెరిగింది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఎద్దుల పందేలకు ఆదరణ పెరిగిందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. శ్రీరామ నవమి ఉత్సవాల సందర్భంగా తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి ఎద్దుల పందేలను సోమవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, నాయకులు చింతల చంద్రారెడ్డి, శాగం పెద్దిరెడ్డి, దేవస్థాన చైర్మన్ శాగం నాగిరెడ్డి, రమావత్ లాలూనాయక్, శాగం శ్రావణ్‌కుమార్ రెడ్డి, పంతునాయక్, బద్దెల వెంకన్న, బద్రీనాయక్, అధికారులు ఏపీఎం నర్సింహ పాల్గొన్నారు.

చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

తిరుమలగిరి(నాగార్జునసాగర్): రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్ యార్డులో డీఆర్‌డీఏ ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్‌నాయక్, నాయకులు శాగం పెద్దిరెడ్డి, దేవస్థాన చైర్మన్ శాగం నాగిరెడ్డి, రమావత్ లాలూనాయక్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.


చింతగూడెంలో రేషన్ లబ్ధిదారుడి నివాసంలో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే అభివృద్ధి

త్రిపురారం: కాంగ్రెస్ ప్రభుత్వ పాలన అంటేనే అభివృద్ధి అని, సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మాటూర్ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం, ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అదేవిధంగా త్రిపురారం కంపాసాగర్ గ్రామ పరిధిలోని వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలపై బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని, వ్యవసాయ డిగ్రీ కళాశాల ఎక్కడికీ తరలిపోదన్నారు. కార్యక్రమంలో డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, డాక్టర్ మాలోతు సంజయ్, గోపగాని మాదవి, ముడిమళ్ల బుచ్చిరెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, దనావత్ భాస్కర్ నాయక్, అంకతి సత్యం, బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బిట్టు రవి కుమార్, దస్‌సింగ్ నాయక్, అధ్యక్షురాలు పద్మ, దనావత్ వెంకట్రాం, పాండు నాయక్, సలికంటి బాలకృష్ణ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి


విజయలక్ష్మి కుమార్తెకు ఎల్ఐసీ బాండ్‌ను అందజేస్తున్న ఎంఈఓ తరి రాములు

పెద్దవూర: వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని మండల విద్యాధికారి తరి రాములు అన్నారు. సోమవారం పెద్దవూర మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల హెచ్ఎంల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలు, విద్యార్థుల ప్రగతి, పాఠశాల గ్రేడింగ్‌ను పరిశీలించారు. ఎస్ఏ–2 పరీక్షలను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో ప్రగతి పత్రాలు అందించాలన్నారు. ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. ఆమె కుమార్తెకు ఉపాధ్యాయులు సమీకరించిన రూ.90వేల ఎల్ఐసీ బాండ్‌ను అందజేశారు. సమావేశంలో హెచ్ఎంలు ఝాన్సీ, వెంకటేశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, దేవేందర్, లక్ష్మీ ప్రభ, దండ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12న భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు



మాట్లాడుతున్న నూనె వెంకటేశ్వర్లు

చింతపల్లి: ఈ నెల 12న జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానికంగా చింతపల్లి మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశం ఎండీ జావిద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు సంక్షేమ చట్టం తీసుకురావాలన్నారు. బోగస్ కార్డులు ఎత్తివేయాలని నిజమైన కార్మికులను గుర్తించి కార్డులను మంజూరు చేయాలన్నారు. సహజ మరణానికి రూ.3 లక్షల వరకు పెంచాలని, ప్రమాద మరణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని, పెళ్లి కానుక కింద రూ.లక్ష ఇవ్వాలన్నారు. సమావేశంలో ప్రవీణ్, కోటేష్, పరమేష్, సుభాష్ ,శేఖర్, జంగయ్య, వెంకటయ్య, హరికృష్ణ, లింగమయ్య, యాదగిరి, నరసింహ పాల్గొన్నారు.

వైదిక బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ప్రమాణం

హాలియా : నాగార్జున సాగర్ నియోజకవర్గ వైదిక బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం, తెలుగు పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం సోమవారం హాలియా పట్టణంలోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి హాలియాలో బ్రాహ్మణ సంఘం భవనానికి స్థలం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మారావజ్ఝల మోహన్‌శర్మ, ఉపాధ్యక్షుడిగా సురుబట్ల అనంత రామ్ శర్మ, ప్రధాన కార్యదర్శిగా కాటేపల్లి రఘురాం శర్మ, కోశాధికారిగా రామడుగు రామమూర్తి, కార్య నిర్వాహక అధ్యక్షుడిగా శిరసనగండ్ల రాజశేఖర్ శర్మ, ప్రచార కార్యదర్శిగా గంగాపురం రాకేష్ శర్మ, మండల కన్వీనర్లు ప్రమాణ స్వీకారం చేశారు. శ్రీ జగద్గురు ఆదిశకరాచార్య వైదిక బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశ్వావసు నామసంవత్సర తెలుగు పంచాంగాన్ని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర దీప దీప నైవేద్య సంఘం అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, చెరువుగట్టు ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య, జిల్లా డీఏఎస్ అధ్యక్షుడు పగిడిమర్రి ప్రసాద్ శర్మ, రాఘవాచార్యులు, రాయప్రోలు మురళి కృష్ణ శర్మ, ఆదిత్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలి


మాట్లాడుతున్న ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య

మిర్యాలగూడ టౌన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, మిర్యాలగూడ రూరల్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని నియంత్రించేందుకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ రూరల్– 2 ఎస్ఐ సైదులు, పోలీస్ కానిస్టేబుల్ ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంకాలమ్మ జాతర

పెద్దవూర: మండలంలోని రామన్నగూడెంలో గిరిజనులు ఆరాధ్యదైవంగా భావించే కంకాళి భవాని(అంకాలమ్మ), లాల్‌సాధ్, గురునానక్ జాతరను సోమవారం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పర్వదినం రోజు సీతారాముల కల్యాణం తరువాత రోజు కంకాళిభవాని ఉత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. 40కి పైగా దున్నపోతులు అమ్మవారికి బలి ఇవ్వటానికి భక్తులు తీసుకువచ్చి దేవాలయం ప్రాంగణంలో వదిలారు. బెల్లం, రొట్టెలను దేవతలకు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ జాతరకు జిల్లానుంచే కాక మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, ఖమ్మం, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి పెద్దఎత్తున తరలివస్తారు.

వంట గ్యాస్ రశీదు పొందాలి

చింతపల్లి: గ్రామాల్లో వినియోగదారులు వంట గ్యాస్‌కు రశీదు అడిగి తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ మాచన రఘునందన్ అన్నారు. సోమవారం మాల్‌లో గ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేస్తున్న వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. గ్యాస్ ఏజెన్సీలు సైతం సిలిండర్లను సకాలంలో సరఫరా చేస్తే , ఫిర్యాదులకు ఆస్కారం ఉండదని తెలిపారు.


కంకాళమ్మ దేవాలయానికి హుండీల బహూకరణ

పెద్దవూర: పెద్దవూర మండలంలోని రామన్నగూడెంలో కొలువైన ఉన్న కంకాళమ్మ తల్లి దేవాలయానికి తుంగతుర్తి మాజీ సర్పంచ్ మెండె విష్ణుప్రియా సైదులు సోమవారం నాలుగు హుండీలను బహూకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు హుండీలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దాతను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో పగడాల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న లారీ పట్టివేత

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న లారీని సోమవారం పోలీసులు పట్టుకున్నారు. రూరల్ ఎస్ఐ మల్లికంటి లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బాపట్ల జిల్లా నుంచి దాచేపల్లి మీదుగా హైదరాబాద్‌కు అక్రమంగా ఇసుక తరలిస్తుండగా అద్దంకి–నార్కట్‌పల్లి ప్రధాన రహదారి మిర్యాలగూడ మండలం కిష్టాపురం వద్ద పోలీసులు పట్టుకున్నారు. వాహనానికి ఎలాంటి పత్రాలు లేకపోవడంతో లారీని స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. లారీ డ్రైవర్ బత్తుల రాజు, లారీ యజమాని రాచకొండ నగేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రుణమాఫీ కోసం బ్యాంకు ఎదుట నిరసన


బ్యాంకు ఎదుట నిరసన తెలుపుతున్న రైతులు

నిడమనూరు: రుణమాఫీ కోసం పలువురు రైతులు సోమవారం నిడమనూరు తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట నిరసనకు దిగారు. ఈసందర్భంగా శాఖాపురం మాజీ సర్పంచ్, రైతు సంఘం నాయకుడు ఇరుగుల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల రుణమాఫీ విషయంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే రైతులకు సకాలంలో రైతుబంధు రాకపోవడం, రుణమాఫీ కూడా డబ్బులు బ్యాంకు అకౌంట్‌లో జమకాకపోవడంతో రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇటీవల సన్నధాన్యం రైతులు విక్రయించగా బ్యాంకు అకౌంట్‌లలో డబ్బు పడటంతో బ్యాంకు అధికారులు అప్పు చెల్లించాలని రైతుల మీద ఒత్తిడి తీసుకువస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాజన్నగూడెం మాజీ సర్పంచ్ జంగలి మల్లయ్య యాదవ్, పల్ రెడ్డి నర్సింహారెడ్డి, చిన్నాల వెంకటయ్య యాదవ్, కున్‌రెడ్డి బాలకోటి రెడ్డి, పోలేపల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ: గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ దామరచర్ల మండల సహాయ కార్యదర్శి ఎస్కే సుభాని అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించకుంటే ఈనెల 19 నుంచి సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పాతులోతు విజయ్‌కుమార్, గుండు వెంకటేశ్వర్లు, జహీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి వేతనాలు చెల్లించాలి

పెద్దవూర: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు ఎస్కే బషీర్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి గ్రీన్ చానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. జీఓ 51ను సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం రూ.18వేలకు పెంచి, రూ.10లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊరె ప్రభాకర్, నాయకులు కృష్ణ, ఏసు, రమణ, నాగరాజు, సురేష్, రాజు, పాపమ్మ పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

మిర్యాలగూడ అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం మిర్యాలగూడ ఎంపీడీఓ శేషగిరి శర్మకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులను 2వ పీఆర్సీ పరిధిలోకి తేవాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయక కార్యదర్శులుగా నియమించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు రవి నాయక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బుచ్చయ్య, హనుమ, శ్రీనివాసరెడ్డి, రవి, మల్లయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


మాడ్గులపల్లి: ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

కార్మికుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం

త్రిపురారం: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆ సంఘం మండల అధ్యక్షుడు దేవోజు సురేష్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వారు నిరసన తెలిపారు. ఈ నెల 19న నిరవధిక సమ్మె చేయనున్నామని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ దయాకర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ భరద్వాజ్‌కు వినతి పత్రం అందజేశారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి

మాడ్గులపల్లి: మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు దాటినా గ్రామపంచాయతీ కార్మికులకు 3 నెలల నుంచి 8 నెలల వరకు వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు రూ.18వేల వేతనం అందించాలని, సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కంభంపాటి పరుశురాములు, కార్మికులు నర్సయ్య, వెంకటయ్య, శ్రీను, జానయ్య, సైదులు, అర్జున్, లింగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.